REGD. NO. A. 18 విడిప్రతి 0-20 న. పై. శుక్రవారం 26-10-62

# జమీన్ రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 34 ] సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి [ సంచిక 43

## రక్షణశాఖను ప్రధాని తీసుకోవాలి! రాజాజీ, కృపలానీ సూచన

రక్షణశాఖను శ్రీ కృష్ణమీనన్‌నుండి ప్రధాని శ్రీ నెహ్రూ తీసుకోవాలని స్వతంత్రపార్టీ స్థాపకులు శ్రీ రాజగోపాలాచారి, ఆచార్య కృపలానీ సూచించారు. ఇతర నాయకులు, పత్రికలుగూడా యిదే అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. ప్రజల విశ్వాసానికి యిది అతి ముఖ్యమనే అభిప్రాయంగూడా సర్వత్రా కనుపిస్తున్నది. దీనిపై ప్రధాని వైఖరి ఏవిధంగా వుంటుందో చూడవలసివుంది.

# సామ్రాజ్యకాంక్షతో శివమెత్తిన చైనా!

## భారతదేశంపై యుద్ధం : మన సైనికుల వీరోచిత పోరాటం

## అంతిమవిజయం మనదేనని ప్రధాని శ్రీ నెహ్రూ శంఖారావం : మాతృదేశ రక్షణకు కంకణబద్ధులు కమ్మని ప్రబోధం



మన ఉత్తర సరిహద్దులలో యింత వరకు చిల్లర సంఘర్షణలుగా సాగుతూ వచ్చిన పోరాటం, యిప్పుడు యుద్ధంగానే పరిణమించింది. ఈనెల 20 తేదీన సరిహద్దులో — ఉత్తర లడఖ్ ప్రాంతంలోను, నేఫా ప్రాంతంలోను — మన గస్తీ స్థావరాలపై చైనా సేనలు ఆకస్మాత్తుగా ముట్టడి ప్రారంభించాయి. ఆధునిక యుద్ధపరికరాలతో చైనా సేనలు యుద్ధం సాగిస్తున్నాయి. కడకు టాంకులు విమానాలుసహితం, యీ సరిహద్దు యుద్ధంలో చైనావారిచే ప్రయోగింపబడుతున్నాయి. మనపై ఆకస్మాత్తుగా వచ్చిపడిన యీ సరిహద్దు యుద్ధం మనకొక సవాల్‌గా పరిణమించింది.

నేఫాప్రాంతంలో—ఢోలా – ఖింజిమానే రంగంలోను, లోంగ్జూ ప్రాంతంలోను — రెండు ప్రదేశాలలోను-లడఖ్ ప్రాంతంలో పాంగాంగ్ సరస్సు ప్రదేశంలోను ప్రస్తుతం,

### సరిహద్దు సమర సమీక్ష

ఈ రంగంలో ఇండియా-టిబెట్ సరిహద్దు తూర్పుకొనను, లోహిత్ మండలం లోని కిబిటూస్థావరం మినహా; తాగ్లా కనుమక్రింద సాంగ్‌ధార్‌కు దక్షిణాన పర్వత ప్రాంతాన్ని ప్రస్తుతం చైనాసేనలు ముట్టడించివున్నవి. సాంగ్‌ధార్ స్థావరంకూడ చైనాసేనల వశమైనది. ఢోలా స్థావరంతో సహా మొత్తం యిప్పటికి ఎనిమిది భారత సరిహద్దు స్థావరాలు, ఈశాన్యసరిహద్దులో, చైనాసేనల వశమైనవి.

ఈశాన్య సరిహద్దులో లోంగ్జూ ప్రదేశంలో చైనాసేనలు సమీకరణ జరుగుతున్నది. 1959 సం॥ ఆగస్టు 25 తేదీన

ప్రాంతంనుండి పాంగాంగ్ సరస్సు ప్రదేశంవరకు — యుద్ధరంగం విస్తరించివుంది.

లడఖ్ రంగంలో చైనా సేనలు ముట్టడించిన మొత్తం 16 స్థావరాలలో పది స్థావరాలు యిప్పటికే చైనా సైన్యాల వశమైనవి. పాంగాంగ్ సరస్సు ప్రాంతంలోని ఐదు భారత స్థావరాలలో నాలుగింటిని మనం పోగొట్టుకున్నాము. మిగతా ఏడు స్థావరాలను, అననుకూల పరిస్థితిలో, భారతసేనలు ఖాళీచేయవలసి వచ్చింది.

ఈ రంగంలో ఉత్తర లడఖ్‌లోని డిప్‌చాప్ నదీప్రాంతంలోని దౌలెట్‌బేగ్ ఓల్డి, దిగువన-దక్షిణ లడఖ్‌లోని పాంగాంగ్ పర్వత శ్రేణులలోని చుసూల్ స్థావరము—యీ రెండు ప్రధానమైన భారత సరిహద్దు స్థావరాలను మన సేనలు సంరక్షించుకున్నవి.

లడఖ్ రంగంలోని గాల్వాన్ కేంద్రంపై గూడ గత 20 తేదీన చైనీయులు దాడి

# విదేశాల సానుభూతి : దేశంలో సమరోత్సాహం

చైనా ఇండియా దేశాలమధ్య తీవ్రయుద్ధం కొనసాగుచున్నది.

### నేఫారంగం

నేఫా (ఈశాన్యసరిహద్దు) రంగంలో- భూటాన్ సరిహద్దునుండి బర్మా సరిహద్దు వరకు యుద్ధం విస్తరించివుంది. చైనా సేనలు, చారిత్రికమైన సాంప్రదాయ సిద్ధమైన మెక్‌మోహన్‌రేఖ సరిహద్దునుదాటి దక్షిణంగా తవాంగ్ (యిది ప్రముఖ బౌద్ధమతస్థుల కేంద్రం)వరకు 16 మైళ్లు భారతభూభాగంలోకి చొచ్చుకొనివచ్చాయి.

యిదే లోంగ్జూ ప్రదేశంలో మొదట చైనా సేనలు కనుపించి, తర్వాత ఆ ప్రదేశం నుండి ఉపసంహరించుకోవడం పాఠకులకు విదితమే.

### లడఖ్ రంగం

లడఖ్ రంగంలోని, మొత్తం పదహారు భారత స్థావరాలను చైనా సేనలు ముట్టడించాయి. ఈ రంగంలో పదకొండు స్థావరాలమీద చైనా సేనలు గత 20 తేదీ ఒకేసారి ముట్టడి జరుపడం గమనార్హమైన విషయం. డిప్‌చాప్ నదిలోయ

చేశారట. అప్పటిపరిస్థితి ఎలావున్నదీ తెలియటంలేదుగాని అది చేయిజారిపోయినట్లే.

లడఖ్ రంగంలో చైనావారు టాంకులనుగూడా ప్రయోగపెడుతున్నారు.

సరిహద్దు యుద్ధంలో భారతదేశం రెండు విమానాలను నష్టపోయింది.

### భారత సైనికుల వీరోచిత ప్రతిఘటన

సరిహద్దుయుద్ధంలో భారత సేనలు ప్రారంభంలో కొన్ని అపజయాలు పొందడం విచారకరమేగాని, సంప్రదింపుల కోసం మంతనాలు జరుపుతూ ఉన్నట్లుండి చైనావారు హెచ్చుసంఖ్యలో పెద్ద ఎత్తున దాడి జరపడంవల్లనేమి; ఈ పోరాటంలో చైనీయులు భారీ మోర్టారులు, పర్వతాలలో ఉపయోగించే శతఘ్నులు, ట్రక్కులను ఉపయోగపెట్టడం వల్లనేమి, యుద్ధవ్యూహందృష్ట్యా మన సరిహద్దు స్థావరాలను కొన్నింటిని మనసైనికులు ఖాళీచేయవలసివచ్చినా, తీవ్రంగా ప్రతిఘటించి, అనేకమంది చైనీయులను హతమార్చి,క్షతగాత్రులను చేయడం గమనించవలసివుంది. అది వెనుకంజ వేయడంమాత్రం కాదు. భారతీయ సైనికుల వీరోచిత ప్రతిఘటన, భారత ప్రజల, ప్రభుత్వ మన్ననల్ని పొందినవి.

### అప్రకటిత యుద్ధం

ప్రస్తుతం మన సరిహద్దులలో జరుగుతున్న పోరాటం, సరిహద్దుల సంఘర్షణగా భావించడానికివీల్లేదు. అది చైనా ప్రభుత్వ పూర్వకంగా భారతదేశంమీద కొనసాగిస్తున్న అప్రకటితయుద్ధంతప్ప వేరుకాదు. అది ఒకనాటితోఆగే యుద్ధంకాదు. భారత

—కొరవ 2వ పేజీలో

కమ్మని కాఫీకి
సువాసన వక్కపొడికి
నిర్మల కాఫీవర్క్సు, నెల్లూరు.

కమ్మని కాఫీకి
సువాసన వక్కపొడికి
నిర్మల కాఫీవర్క్సు, నెల్లూరు.

